తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 228 గురువారం 16 - 01 - 2025 పేజిలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in


# రైతు భరోసా..

## ప్రభుత్వం సాగు చేయని భూములను ఎలా గుర్తిస్తుందో తెలుసా?




**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. పలు అంశాలలో మార్పులు చేర్పులు చేస్తోంది ప్రభుత్వం. ఇప్పుడు తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ అమలు కాబోతుంది. ఈనెల 26వ తేదీన ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించగా, అందుకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో ఈ పథకం అందించబోమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అయితే రైతు భరోసా పథకం పొందాలంటే భూమి సాగు ఉండాల్సి ఉంటుంది. సాగులో లేని భూములను రైతు భరోసా స్కీమ్ నుంచి పక్కనపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించింది.సాగు యోగ్యత లేని భూములకు రైతు భరోసా స్కీమ్‌లో సాయం అందించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని మార్గదర్శకాల్లో కూడా పేర్కొంది. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా కింద.. ఎకరానికి రూ. 12 వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సాగు చేసే ఎన్ని ఎకరాలకైనా రైతు భరోసా ఇస్తామని తెలిపారు. అయితే సాగు చేయని భూముల వివరాలను గ్రామ సభల్లో ప్రదర్శించాలని కలెక్టర్లను ఆదేశించింది.రైతు భరోసా పథకం కింద సాగు చేసే ప్రతి భూములకు ప్రభుత్వం ఎకరాకు రూ. 12 సాయం అందించనుంది.

2లో

## జిల్లా జడ్జిలకు హైకోర్టుల జడ్జిలుగా పదోన్నతి.. ఎవరెవరికంటే..




**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆరుగురు జిల్లా జడ్జిలకు హైకోర్టుల జడ్జిలుగా పదోన్నతులు లభించాయి. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నలుగురికి హైకోర్టు జడ్జిలు గా పదోన్నతి లభించగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరికి ప్రమోషన్ వచ్చింది. తెలంగాణ జిల్లాలకు చెందిన నందికొండ నర్సింగ్ రావు, శ్రీమతి రేణుకా యార, మధుసూదనరావు, తిరుమలాదేవిలను హైకోర్టు జడ్జిలుగా సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. అలాగే ఏపీకి చెందిన డాక్టర్ యడవల్లి లక్షణరావు, అవధానం హరిహరణాధ శర్మను ఏపీ హైకోర్టు జడ్జిలుగా కొలీజియం సిఫార్సు చేసింది. కాగా, రాష్ట్రపతి ఆమోదముద్ర పడగానే హైకోర్టుల జడ్జిలుగా వీరి నియామకం అమలులోకి వస్తుంది.

## మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం




**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, జనవరి 15: నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ.. కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపూరి అరవింద్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్పందించారు. ఆ క్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో

2లో

### తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత

## రాహుల్ గాంధీ..




**తెలంగాణ ముచ్చట్లు :** ఢిల్లీ: సూర్యాపేట లేదా ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీరానున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ వెల్లడించారు. ఇవాళ (బుధవారం) ఏఐసీసీ కేంద్ర కార్యాలయం ''ఇందిరా భవన్'' ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి టీపీసీసీ చీఫ్ ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

## ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం..

## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**తెలంగాణ ముచ్చట్లు :** న్యూఢిల్లీ, జనవరి15: కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉందని.. ఆ పార్టీ ఏ స్వార్థం లేకుండా దేశం కోసం పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంత ఘన చరిత్ర ఉన్న ఈ పార్టీ దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం పాటు పడిందని ఆయన గుర్తు చేశారు. ఇన్నేళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ అగ్రనేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నిన్న కాకుండా మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయని గుర్తు చేశారు. అలాగే ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఇకపై ఈ కార్యాలయం వేదికగా ప్రణాళికలు రచించబోతున్నామని జోస్యం చెప్పారురాబోయే రోజుల్లో పేద ప్రజలందరికీ ఇక్కడి నుంచే దశ దిశ నిర్ధారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే మేటి దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు విధి విధానాలు రూపొందిస్తామన్నారు. దేశ ప్రజలకు ఇది పండగ రోజు అని ఆయన అభివర్ణించారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ ఈ రోజు అద్భుతమైన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుందని తెలిపారు. దేశ ప్రజల ప్రయోజనానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక వేదిక

2లో

### సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు


## చుక్కెదురు



**తెలంగాణ ముచ్చట్లు :** న్యూఢిల్లీ, జనవరి 15: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దీంతో క్వాష్ పిటిషన్‌ను కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. ఫార్ములా ఈ కార్ రేసులో హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేస్తూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను వేశారు. దీనిపై ఈరోజు (బుధవారం) సుప్రీం ధర్మాసనం ముందు విచారణకు రాగా.. కాసేపటి క్రితమే వాదనలు ముగిశాయి. అయితే ఈ వ్యవహారంలో సుప్రీంలో కేటీఆర్‌కు నిరాశే ఎదురైంది. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని

2లో

## ప్రపంచంలోనే భారత్ మూడో స్థానం.



**తెలంగాణ ముచ్చట్లు :** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్‌ను భారత్ సొంతం చేసుకుంది. 1,000 కి.మీ మెగా మెట్రో రైలు నెట్‌వర్క్ మైలురాయిని ఇటీవలే చేరుకుంది. పది రోజుల క్రితం ఢిల్లీ మెట్రో నాల్గవ దశ ప్రాజెక్టులో భాగంగా 2.8 కిలోమీటర్ల పొడవైన జంకాపురి, కృష్ణా పార్క్ లైన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య ఢిల్లీ ఘజియాబాద్ మీరట్ నమో భారత్ కారిడార్ 13 కి.మీ విస్తరణను కూడా మోడీ ప్రారంభించారు. దీంతో భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1,000 కిలోమీటర్ల మైలురాయిని అధిగమించింది. ఈ

2లో

# రైతు భరోసా.. ప్రభుత్వం సాగు చేయని భూములను ఎలా గుర్తిస్తుందో తెలుసా?

వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసా వర్తించదని గుర్తించుకోండి.

వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలకు సంబంధించి.. రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారాన్ని సేకరించి గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరిస్తారు.

సాగు యోగ్యత లేని భూములను గుర్తించేందుకు ఫీల్డ్? వెరిఫికేషన్? బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరిస్తారు. ఈ బృందంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్ అధికారులు ఇందులో ఉంటారు. సాగు చేయని భూములను గుర్తిస్తారు.

పంచాయతీ కార్యదర్శి, ఏవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫీల్డ్? వెరిఫికేషన్ బృందం లీడర్స్?గా ఉంటారు. ఈ బృందంలో రెవెన్యూ విలేజ్ అసిస్టెంట్, ఫీల్డ్? అసిస్టెంట్?, ఆర్ఐ, ఏఈవోలు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్? సారథ్యంలోని డీఏవోలు, ఎంపీడీవోలు తదితర ఉన్నతాధికారులు ఈ బృందాలను పర్యవేక్షిస్తాయి.

ఈ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నాన్ అగ్రికల్చర్(వ్యవసాయేతర) భూములను గుర్తిస్తారు. సర్వే నెంబర్ల ఆధారంగా వివరాలు సేకరిస్తారు. ఆర్వోఆర్, పట్టాదారు పాస్?పుస్తకాల జాబితాను పరిశీలిస్తారు. భూ భారతి పోర్టల్ నుంచి జాబితా, విలేజ్? మ్యాప్, శాటిలైట్ మ్యాప్?ల ఆధారంగా పరిశీలిస్తారు. అన్నింటిని బేరీజు వేసి వ్యవసాయ యోగ్యంకాని భూముల జాబితాను రూపొందిస్తారు.

అధికారులు రూపొందించే జాబితాలు తప్పనిసరిగా గ్రామ సభల ముందు పెడుతారు. ఇందులో ఆయా భూముల వివరాలను ప్రదర్శిస్తారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే కూడా పరిశీలిస్తారు. ఈ మొత్తం వివరాల సేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామ సభ ఆమోదముద్ర వేస్తుంది.

గ్రామాల వారీగా జాబితాలను గుర్తించి.. వ్యవసాయ యోగ్యంకాని భూముల పట్టికను ఫైనల్ చేస్తారు. ఈ భూములకు రైతు భరోసా అందించరని గుర్తించుకోండి.

ఈ క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ జనవరి 16 నుంచి ప్రారంభం కానుంది. జవరి 25లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి జనవరి 26 నుంచి రైతు భరోసా స్కీమ్ ను ప్రభుత్వం ప్రారంభించనుంది.

# ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం..

కాబోతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్మెంట్ కోరామన్నారు. అపాయింట్‌మెంట్ వచ్చిన వెంటనే వారిని కలిసి.. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తామన్నారు.

# ప్రపంచంలోనే భారత్ మూడో స్థానం.

ఘనత సాధించిన మూడో దేశంగా భారత్ నిలిచింది. భారతదేశం కంటే చైనా, అమెరికాలలో ఎక్కువ మెట్రో రైలు నెట్‌వర్క్ ఉంది.భారతదేశంలో మొదటి మెట్రో రైలు నెట్‌వర్క్ 1984లో కోల్‌కతాలో స్థాపించారు. అయితే, ఆధునిక మెట్రో వ్యవస్థ మొదట ఢిల్లీలో నడిచింది. జపాన్ టెక్నాలజీ సాయంతో ఢిల్లీలో మెట్రో నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశారు. ఇప్పుడు ఢిల్లీ మెట్రో ప్రపంచంలోనే 16వ అతిపెద్ద మెట్రో వ్యవస్థ. బెంగళూరుతో సహా దేశంలోని 23 నగరాల్లో ఇప్పుడు మెట్రో రైలు వ్యవస్థలు ప్రారంభమయ్యాయి. 11 రాష్ట్రాలు మెట్రో సేవలను కలిగి ఉన్నాయి. 2014లో భారతదేశంలోని వివిధ మెట్రో రైళ్లలో రోజుకు 28 లక్షల మంది ప్రయాణించేవారు. నేడు రోజుకు కోటి మంది ప్రయాణిస్తున్నారని నివేదికలు చెబుతున్నాయి.గత కొద్ది రోజులుగా ప్రధాని నరేంద్ర మోడీ అనేక మెట్రో రైలు ప్రాజెక్టులు, పనులను ప్రారంభించారు. ఢిల్లీ ఘజియాబాద్ మీరట్ నమో భారత్ కారిడార్‌ను రూ.4,600 కోట్లతో 13 కిలోమీటర్ల పొడవున నిర్మించారు. ఢిల్లీ, మీరట్ మధ్య మంచి వేగంతో ప్రయాణించే అవకాశం ఉంది. రూ.1200 కోట్లతో జనక్‌పురి-కృష్ణా పార్క్ మధ్య మెట్రో రైలు మార్గాన్ని నిర్మించారు. మోడీ ఈ మార్గాన్ని కూడా ప్రారంభించారు. ఢిల్లీ మెట్రో నాల్గవ దశలో భాగమైన రిటాలా, కుండ్లీ సెక్షన్‌లోని 26.5 కి.మీ విభాగానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఢిల్లీ మెట్రో తర్వాత భారతదేశంలో అతిపెద్ద మెట్రో రైలు వ్యవస్థ బెంగళూరులో ఉంది. సిలికాన్ సిటీలో ఇప్పటివరకు నిర్మించిన మెట్రో రైలు మార్గాల పొడవు 76 కి.మీ కంటే ఎక్కువ. ఢిల్లీ మెట్రో దాదాపు 350 కి.మీ మేర భారీ మెట్రో నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. అత్యధిక మెట్రో రైలు నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న హైదరాబాద్ బెంగళూరుకు దగ్గరగా ఉంది. ఇక్కడ 71 కిలోమీటర్ల పొడవైన మెట్రో రైలు నెట్‌వర్క్ ఉంది. కోల్‌కతా, ముంబై, అహ్మదాబాద్, చెన్నై నగరాల్లో మెట్రో నెట్‌వర్క్ 50 కి.మీ కంటే ఎక్కువ.

# సంక్రాంతి సందర్భంగా వెల్టూర్ లో ముగ్గుల పోటీలు

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామంలోని మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. మహిళలు తమ ముగ్గులతో గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, పూజారి శ్రీనివాస్ శర్మ, పాలమూరు సీడ్స్ సుదర్శన్ రెడ్డి, ఆర్ శ్రీనివాసరెడ్డి, మహేష్ రెడ్డి, సత్య రెడ్డి, కే నవీన్, ఎస్ రమేష్, నాగన్న, రఘువర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, కురుమూర్తి, మల్లేష్, శాంతయ్య, యాదయ్య, బాలరాజు, శాఖ రాము, బాల్ శివుడు, హనుమంత రెడ్డి, సంజీవరెడ్డి, రఘు శెట్టి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సంకినేని వరుణ్ రావు



**తెలంగాణ ముచ్చట్లు :** తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బోనగిరి లక్ష్మీనారాయణ (42) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం విధితమే. బుధవారం మృతుడి దశదిన కర్మకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు కుమారుడు బిజెపి నాయకులు సంకినేని వరుణ్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు కంచర్ల నరసింహారెడ్డి, గుండగాని అంజయ్య, చేపూరి నాగరాజు, పుల్లూరు యాకమల్లు, గుండగాని మల్లయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం

పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాకుండా.. ఒక రైతుగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా.. పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేశానని తెలిపారు.

ఈ సందర్భంగా తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానివని స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు

కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1%ూ%) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది.

అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**తెలంగాణ ముచ్చట్లు :**
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 2003-04 సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు.రెండు దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విద్యాబుద్దులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకచోట కలవడం తమకెంతో సంతోషంగా ఉ ందన్నారు. విద్యార్థులను తాము మర్చిపోయిన, తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూఅంకితభావంతో పనిచేయాలి
- జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమపథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం
- జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలి
- ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:** బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, హౌసింగ్ పీడీ మాణిక్యం తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

రైతు భరోసా పథకం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొత్త రేషన్ కార్డులు

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉ ంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. 1.50 ఉండాలని, అర్బన్ లో రూ. రెండు లక్షలుగా ఉండాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు.

అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

ఈ సమీక్షలో జిల్లాలోని, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నేల సారవంతానికి రైతులు పీఎస్బీ ని వినియోగించాలి

## ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** రైతులు పాస్పరస్ సాల్యూ బులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వాడటం ద్వారా నేల సారవంతం అవుతుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి అన్నారు. పీఎస్బీ వినియోగం ద్వారా వరి, పెసర పంటలలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. బుధవారం వి వెంకటయపాలెం రైతువేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫాస్ఫరస్-సొల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వ్యవసాయానికి, కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఇవి మట్టిలో ఉన్న అసొల్యూబుల్ ఫాస్పరస్‌ను పంటలు ఆహారం తీసుకోగలిగిన సొల్యూబుల్ రూపాలకు మార్చుతాయన్నారు.

క్లస్టర్ లో ఈ పథకం ద్వారా 35 ఎకరాల్లో వరి, అపరాలు పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో పీఎస్బీని అందిస్తున్నామన్నారు. ఈ పీఎస్బీ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు, ఖమ్మం జిల్లాలోని ప్రియతమ మంత్రుల నాయకత్వంలో ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇల్లు, వ్యవసాయ కూలీలకు 6000 రూపాయలు చొప్పున సాయం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరి, మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీల పథకం అమలవుతున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నూతన పథకాలతో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోబానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య ఎల్.హెచ్ పి ఎస్ మండల మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, యువజన నాయకులు బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, షేక్ రబ్బానీ పాషా, బద్దల శేఖర్, మేకల లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి బాదావత్ రవి, మరియు తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు, ఆన్లైన్ క్రీడలకు బానిసలుగా మారకుండా క్రీడలో రాణించాలి.

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర.శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు పిలుపు.





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నేటి యువత మత్తు పదార్థాలకు,ఆన్లైన్ క్రీడలకు బానిసలుగా మారకుండా క్రీడలో రాణించాలని గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తీసుకొచ్చేల ప్రభుత్వాలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర.శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు,వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ సభలో వక్తలు పిలుపునిచ్చారు.
సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక చి గ్రామంలో డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్. గ్రామ కమిటీల ఆధ్వర్యంలో దాతల సహకారంతో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర.శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు అతిధులుగా డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్సులు షేక్.బసీరుద్దీన్,టీ.ప్రవీణ్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,గ్రామ పెద్దలు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోనీ వాలీబాల్ టోర్నమెంట్ నీ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ నేడు క్రీడలతోనే ప్రజలందరికీ మానసిక ఉల్లాసం కలుగుతుందని,నేడు సమాజంలో క్రీడలకు చాలా ప్రాధాన్యత పెరుగుతుందని అన్నారు.నేటి యువత పెడధోరనులకు గురికాకుండా క్రీడలో రాణిస్తూ అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి.కృష్ణ లు మాట్లాడుతూ నేటి యువత టెక్నాలజీ యుగంలో ఆన్లైన్ క్రీడలకు ఆకర్షితులై శారీరక మానసిక ఉల్లాసాన్ని కోల్పోతున్నారని,ఫ్రిపేర్ లాంటి ప్రమాదకర క్రీడలు ఆడటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటు ఆ యసనంతో ప్రపంచానికి దూరమై పోతున్నారని వారు అన్నారు.నేటి యువత చెడు అలవాట్లకు,పెడ ధోరణులకు లోనుకాకుండా క్రీడలలో రాణించాలని,నేటి యువత మత్తు పదార్థాలకు,ఆన్లైన్ క్రీడలకు బానిసలుగా మారకుండా క్రీడలో రాణించాలని గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తీసుకొచ్చేల ప్రభుత్వాలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జోనెబోయిన.పాపయ్య,సీపీఐగ్రామ శాఖ కార్యదర్శి ప్రొద్దుటూరి.వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు నర్సిరెడ్డి,జనసేన మండల అధ్యక్షుడు స్రవంత్ ఖన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్,కాంగ్రెస్ నాయకులు తూము.సత్యనారాయణ,బోడపట్ల.శ్రీను,డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ గ్రామ,మండల నాయకులు గణేష్,వీరబాబు,వినోద్,నవీన్,నఫీర్,సమీర్,సురేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లి గ్రామంలో లిఫ్ట్ నీళ్లు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..

## చౌటపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లు ఇచ్చిన మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ పాలేరు నియోజకవర్గంలో ఉన్న బిడు భూములకు నీళ్లను అందించాలనే సంకల్పంతో పాలేరు చెరువు నుండి బచ్చోడు దాక పైప్ లైన్ వేసి నీళ్లను అందించారు. ఈ మధ్య కాలంలో వచ్చిన అకాల వరదల్లో అంత మునిగి పోవటంవలన, ట్రాన్స్ఫర్మ్ సామాన్లు దొంగలు దొంగిలి%శీ%చద%శీ% వలన చౌటపల్లి, బోడియాతండా, పురియా తండా గ్రామ రైతులు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియచేయటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి కి చెప్పగా వారు స్పందించి వారం రోజుల్లో ఆ పనిని పూర్తి చేయించి సంక్రాంతి పండుగైన మంగళవారం నీళ్లు విడుదల చేయించి రైతుల మొహాల్లో ఆనందం కల్పించారు. నీళ్లు రావడంతో యాసంగి పంట కూడా పండుతుందని రైతులు, గ్రామ నాయకులు కొవ్వూరి పెద్ద వెంకట్ రెడ్డి, కందల రవి, బోడ వీరు నాయక్, మక్కా రామకృష్ణ, గండు రామన్న తుర్కా వెంకన్న గుర్రాల నాగన్న వెంకన్న, గుమ్మడేల్లీరాజు, మల్లయ్య, వెంకన్న, అందరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు...




# తెలంగాణ గురుకులాల ప్రవేశపరీక్ష తేదీ విడుదల.. ఎప్పుడంటే?

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ పూర్తైంది కూడా. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపడతారు. తాజాగా ప్రవేశ పరీక్ష తేదీని ఎస్సీ గురుకుల సొసైటీ విడుదల చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 23న ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఓ ప్రకటనలో తెలిపారు.ఈ క్రమంలో గురుకుల ప్రవేశాలపై గ్రామాలు, నియోజకవర్గాలు, పాఠశాలల్లో విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. దీనిలో భాగంగా శనివారం ప్రజాభవన్‌లో సంక్షేమ గురుకులాల ఉమ్మడి ప్రవేశపరీక్ష వాల్ పేపర్‌ను సైతం ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తెలంగాణ సర్కార్ నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం 40 శాతం డైట్‌ఛార్జీలు, 200 శాతం కాస్మెటిక్ ఛార్జీలు పెంచామని వివరించారు.
మరోవైపు తెలంగాణ గురుకులాల్లో 2025-26 విద్యాసంవత్సరం నుంచి గురుకుల ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో ప్రత్యేక ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశాలు కల్పించనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది కూడా. టెన్త్‌లో సాధించిన మార్కుల ఆధారంగా నేరుగా ఇంటర్‌లో, ఇంటర్ వచ్చిన మార్కుల ఆధారంగా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని గురుకులాల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభం

ఇందూరు ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డ్ ఏర్పాటు అయింది. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పసుపు బోర్డు ఆఫీస్‌ను ప్రారంభించారు. దశాబ్దాల కల సాకారమైందని.. ఇవాళ పసుపు రైతులకు నిజమైన పండగ అంటూ కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట ఇచ్చారంటే నిలబెట్టుకుంటారన్నారు. నిజామాబాద్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేశారన్నారు. గతంలోనే పసుపుబోర్డు ఏర్పాటుకు ప్రధాని మోదీ.. అనుమతిచ్చినప్పటికీ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యమైందన్నారు. పసుపు బోర్డు తొలి చైర్మన్‌గా బీజేపీ సామాన్య కార్యకర్త పల్లె గంగారెడ్డికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన పసుపు పండిస్తారన్నారు కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. అందుకే పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కోసం ఎంపీ ధర్మపురి అరవింద్, బండి సంజయ్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. పల్లె గంగారెడ్డిపై బృహత్తర బాధ్యత ఉంచామని.. పసుపు బోర్డును సరైన దిశలో నడిపించాలని పీయూష్ గోయల్ సూచించారు.పసుపు బోర్డు చైర్మన్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన బీజేపీ జాతీయ నాయకత్వానికి పల్లె గంగారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# శిల్పారామంలో అంబరాన్నంటిని సంక్రాంతి సంబరాలు





**తెలంగాణ ముచ్చట్లు :**
మాదాపూర్ లోని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. నగరవాసులు అధిక సంఖ్యలో పాల్గొని శిల్పారామంలో సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు, బుడబుక్కలు, జంగమదేవరులు, హరిదాసులు, ఎరుకలసానిలు, యక్షగానం, గారడీ గొంబె జనపద నృత్యాలను తిలికిస్తూ సందడి. చేశారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శ్రీనివాస్ సంస్థాన్ మహిషాసుర మర్దిని యక్షగానం, నాట్య గురువులు పద్మ కళ్యాణ్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

# రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్ఐ ఎం.ఐలయ్య



**తెలంగాణ ముచ్చట్లు :** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగారం మండల కేంద్రంలో సూర్యాపేట – జనగామ జాతీయ రహదారి 365 బి పై ఎస్సై ఎమ్. ఐలయ్య మంగళవారం వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులకు సూచనలిస్తూ భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. హెల్మెట్,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు.మద్యం తాగి డ్రైవ్ చేయొద్దని, వాహనం నడుపుతూ సెల్ఫోన్ వాడొద్దని,సీట్ బెల్ట్ ధరించాలని,వేగంగా వాహనం నడపొద్దని,రోడ్ల పైన వాహనాలను నిలుపొద్దని తెలియచేశారు. వాహదారులు , వాహన పత్రాలను లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనాదరులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ తో వెట్టి చాకిరి చేయిస్తున్న ఓనర్లు అరెస్ట్ చేసిన పోలీసులు

**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ లో భాగంగా వివిధ షాపులు పనిచేస్తున్న ముగ్గురు బాలలను రెస్క్యూ చేసి, పనికి పెట్టుకున్న షాపు యజమానులపై చైల్డ్ లేబర్ మరియు జోనల్ జస్టిస్ ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ముగ్గురు పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచగా వారిని షెల్టర్ హోమ్ లకు తరలించారు. సిఐ పరశురాం మాట్లాడుతూ మైనరు బాలలు ఎవరు కూడా పనిలో పెట్టుకోవద్దు. ఎవరైనా షాప్ యజమానులు మైనర్ బాలులను పనికి పెట్టుకున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** సంక్రాంతి పండగ సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమని తెలిపారు. ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ఆకర్షణీయమైన సాంప్రదాయమైన ముగ్గులను వేశారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని సంక్రాంతి పండుగ సంబరాలు ముగ్గులు మన సంప్రదాయమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు,బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్ , ఎస్టీ సెల్ అధ్యక్షుడు బుక్య సృజన్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,





# క్రీడాకారులకు బహుమతులు అందజేసిన స్వర్ణ రాజ్ ఏఎస్ఓ రెవిన్యూ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్





**తెలంగాణ ముచ్చట్లు :** గుండాల మండలం వస్తకొండూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మూడు రోజుల నుండి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. షీల్డ్ దాతలు స్వర్ణ రాజ్ ఏ ఎస్ ఓ రెవెన్యూ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్ , డాక్టర్ కిరణ్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ ఉస్మానియా యూనివర్సిటీ, అరవింద్ నేషనల్ వాలీబాల్ ప్లేయర్ స్పోర్ట్స్ టీజీ సెక్రటేరియట్,యోగి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్,రమేష్ ఐసిఐసిఐ జనరల్ మేనేజర్ హైదరాబాద్. యాట సత్యనారాయణ జ్ఞాపకార్థంతో ఆర్.ఎం.పి డాక్టర్ యాటరాజు షీల్డ్ బహుమతి. సిహెచ్ పరశురాములు గోశాల సహకారంతో ఆట వస్తువులు ఇచ్చారు . దాతలు క్రీడాకారులకు షీల్డ్ బహుమతులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణ రాజ్ ఏఎస్ఓ రెవిన్యూ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి సంక్రాంతి క్రీడా పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. క్రీడా పోటీలు అంటే చాలా ఇష్టమని క్రీడాకారులు ప్రతి ఒక్కరూ క్రీడను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని. పిటి పిట్టల రవి, వీరమల్ల సోమన్న, తీగల మల్లేష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ పిట్టల సోమయ్య సార్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటించి.. గురువులను సన్మానించి ఆర్థిక సహాయం అందజేసి.. స్నేహానికి అర్థం చెప్పారు

## వెంపటి లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తెలంగాణ ముచ్చట్లు :** తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు.. తమ చిన్ననాటి స్మృతులకు వేదికగా మారింది వెంపటిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. 20 సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆధ్యంతం భావోద్వేగాల నడుమ సాగింది.2003–04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. బతుకు పోరాటంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగస్తులయితే మరి కొంతమంది వివిధ రంగాలలో స్థిరపడగా పేద ధనిక భేదం లేకుండా 20 సంవత్సరాల వెనకకు వెళ్లి చిన్నవారిగా మారి తమ వయస్సు,హోదాలను మరిచి బాల్య స్మృతులను నెంబర్ వేసుకుంటూ ఆడి పాఠశాలలో వారు చదువుకున్న తరగతి గదులను, క్రీడా ప్రాంగణమును, చిలిపి చేష్టలను, గురువుల





దండనలు, వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో, పూలు చల్లుతూ సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. అనంతరం వారిని సన్మానించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వివిధ రంగాలలో ఈరోజు నిలధొక్కోవడానికి అప్పుడు ఉపాధ్యాయులు అందించిన చదువు, క్రమశిక్షణ నే అని కొనియాడారు. అందరి కష్ట సుఖాలు తెలుసుకుని తమ బ్యాచ్ లో నిరుపేదరాలైన కథ రోజు నిర్మలకు పూర్వ విద్యార్థులు అందరు కలిసి రూ.40 వేలు, పద్మావతి ఉపాధ్యాయురాలు రూ 10 వేల ఆర్థిక సహాయం అందించి ఆమెకు మనోధైర్యాన్ని ఇచ్చి స్నేహానికి అర్థం చాటి చెప్పి వీడ్కోలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
గురువారం 16-01- 2024


# లక్ష్మీనారాయణ కుటుంబానికి అండగా నిలిచిన వెంపటి గ్రామస్తులు

## -మంచికి,మానవత్వానికి మారుపేరు వెంపటి గ్రామ యువత
## -ఆపద ఏదైనా మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తున్న యువకులు
## -80 వేల ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ పెద్దలు యువకులు
## -దానం చేసే గుణం, ఉన్నదాంట్లో పదిమందికి సాయం చేయాలనే కృషి వెంపటి గ్రామస్తులది



**తెలంగాణ ముచ్చట్లు :**
దానం చేసే గుణం, మంచికి, మానవత్వానికి మారుపేరు, తనకు ఉన్నదాంట్లో పదిమందికి సాయం చేయాలనే కృషి, పట్టుదల ఆ గ్రామ యువకులది. కలిసి చదువుకోకున్నా.. కులం,మతం ఏదైనా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. స్నేహ హస్తం అందించి భరోసా ఇస్తారు. యువకులు అంటే ఎంజాయ్ చేయడమే కాదు, గ్రామంలో పేదలకు ఆపద వస్తే ఆదుకుంటూ,మృతుల కుటుంబాలకు, పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు...మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన యువకులు. వివరాల్లోకి వెల్లితే వెంపటి గ్రామానికి చెందిన భువనగిరి లక్ష్మీనారాయణ (42) గ్రామంలో ఆర్ఎంపీగా వైద్యం చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఎంతో మంచి పేరు సంపాదించుకున్నాడు. ఇటీవల ఆకస్మికంగా చనిపోవడంతో గ్రామస్తులు, యువకులు, తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో లక్ష్మీనారాయణ భార్య పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉండడంతో గ్రామ యువకులు సంఘటితంగా ఒకటై కుటుంబాన్ని ఓదార్చి అండగా నిలిచి ఐక్యతకు, మానవత్వానికి అర్థం చెప్పారు. చిన్న వయసులో భర్తను కోల్పోయిన అతని భార్య ఇద్దరు పిల్లలు తీవ్ర దుఃఖంలో ఉండగా మేమున్నామని తెలియజేసి సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తమ ఆర్థిక భాగస్వామ్యంతో పాటుగా.. తెలిసిన మిత్రులు శ్రేయోభిలాషులను లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. అందరి నుంచి రూ.80000 సేకరించారు. బుధవారం లక్ష్మీనారాయణ దశదిన కర్మ రోజు తన కూతురి పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి బాండ్లు పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఒకరైన లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మా సంకల్పానికి చేయూతనందిస్తున్న గ్రామస్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మృతుడి భార్య మాట్లాడుతూ.. మా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచి, మనో ధైర్యాన్నిచ్చిన గ్రామస్తులకు, యువకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసాలో తప్పకుండా నమోదు చేయించుకోవాలి - డిఈవో అశోక్



**తెలంగాణ ముచ్చట్లు :**
ప్రతి ఒక సాగు రైతు భరోసాలో తప్పకుండా తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూర్యాపేట జిల్లా డీఈవో నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎమ్మార్సీ భవనంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల తహసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీవో మారయ్య, ఏవో కృష్ణకాంత్,మండల విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా భోగి వేడుకలు



**తెలంగాణ ముచ్చట్లు :**
దేవరుప్పుల మండల కేంద్రంలోని సాంప్రదాయబద్ధంగా గంగిరెద్దులు విన్యాసాలు తెల్లవారుజామున భోగి మంటలు వేసుకొని మండల ప్రజలు ఘనంగా భోగి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వనమాల సతీష్ మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయం ప్రకారం భోగి ఎందుకు జరుపుకుంటారు వారికి క్లుప్తంగా వివరించారు. అసలు భోగి అంటే సంక్రాంతి ముందు వచ్చేది భోగి పండుగ సూర్యుడు ఒక రాశి నుండి ఇంకో రాశిలో ప్రవేశించే ముందు రోజును భోగి పండుగ అంటారు, పంట మంచి దిగుబడి వచ్చే రైతు ఇంట్లో ధన్య లక్ష్మిలు కొలువై ఉంటారు, కనుక ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.

# సోదరుడు మిట్టపల్లి పోస్ట్ బాధ కలిగిస్తుంది.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ట్వీట్..



సంక్రాంతి పండగ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. అందరినీ ఒక్కచోట చేర్చే ప్రయత్నం చేసి అందరినీ ఆకట్టుకున్నారు.. ఢిల్లీలోని తన నివాసంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీతోపాటు.. మెగాస్టార్ చిరంజీవి, కేంద్ర మంత్రులు, బిజెపి అగ్రనేతలు, తెలుగు రాష్ట్రాల ఎంపీలతో పాటు ఢిల్లీలో ఉండే తెలుగు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు నృత్యాలు, భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, పతంగుల హంగులు.. సంప్రదాయక వంటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. ఇలా సంక్రాంతి పర్వదినాన.. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిలా ఆతిథ్య ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సాంప్రదాయ డప్పు నృత్యాలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి ఆహ్వానించారు. ఈ సమయంలో ప్రధాని మోదీ.. డప్పు కొడుతున్న వ్యక్తిని ఆప్యాయంగా పలకరించి.. అతని చేతిని పట్టుకుని నుదిటికి తాకారు..అయితే.. దీనికి సంబంధించిన వీడియో, ఫొటో నెట్టింట వైరల్ అయింది.. ఈ ఫొటోను తెలంగాణ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ షేర్ చేసి.. ఇది ఎంత అద్భుతమైన దృశ్యం అంటూ పేర్కొన్నారు.. తమను అంటరాని వారిగా భావించే వారని.. ఎప్పుడైనా నాయకులు వారిని మనుషులుగా భావించారా? అంటూ రాసుకొచ్చారు.. ఈ దృశ్యం తన హృదయాన్ని కదిలించిందని.. 'మోదీ గారు.. దయచేసి తెలంగాణకు రండి. మా గుండెలను డప్పు చేసి కొడతాం'.. అంటూ రాసుకొచ్చారు..అయితే.. మిట్టపల్లి సురేందర్ చేసిన పోస్ట్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.. మిట్టపల్లి సురేందర్ పోస్ట్ ను ఫొటోగా మార్చి మళ్లీ ట్వీట్ చేసిన కిషన్ రెడ్డి.. సోదరుడు మిట్టపల్లి సురేందర్ పోస్ట్ బాధ కలిగిస్తుందన్నారు.. కొద్దిమంది రాజకీయ నేతల కపటత్వాన్ని బయటపడుతూనే మోడీ లక్షణాన్ని ఈ పోస్ట్ నిర్వచించిందంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాసుకొచ్చారు. ఇది మోదీ వ్యక్తిత్వాన్ని చూపిస్తుందని.. ఎంత ఎదిగినా అందరితో సమానమనే భావనను చూపిస్తుందంటూ కిషన్ రెడ్డి వివరించారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు బిగ్ షాక్.

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల హీట్ సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కి బుధవారం అనుమతి ఇచ్చింది.అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ %ఎఖ% సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా %జుణ% విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను %జుణ% మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న %జదీ×% కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా %జుణ% ప్రాసిక్యూట్ చేయబోతోంది.

# ఎమ్మెల్యే కూనంనేనికి షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, జనవరి 15: కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావుకు సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. తనపై దాఖలు అయిన పిటిషన్‌ను కొట్టి వేయాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కూనంనేని సాంబశివరావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలంటూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరాకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఏడాది చివరిలో జరిగాయి.ఆ సమయంలో ఫారం 26 ఎన్నికల అఫిడవిట్‌లో సమగ్ర వివరాలు వెల్లడించలేదంటూ కొత్తగూడెంకు చెందిన నందూలాల్ అగర్వాల్ ఆరోపించారుర. ఆ క్రమంలో కూనంనేని ఎన్నికను సవాల్ చేస్తూ.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిట్నరింగ్ అధికారికి సమర్పించిన ఫారం 26 అఫిడవిట్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కూనంనేని సాంబశివరావు.. తన భార్య పేరు పేర్కొనలేదన్నారు. అలాగే లైసెన్స్‌డ్ నోటరీతో అఫిడవిట్ రూపొందించలేదంటూ తన దాఖలు చేసిన పిటిషన్‌లో నందూలాల్ అగర్వాల్ స్పష్టం చేశారు.అయితే నందూలాల్ వేసిన పిటిషన్‌ను క్వాష్ చేయాలంటూ తొలుత తెలంగాణ హైకోర్టును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశ్రయించారు. కానీ నందులాల్ పిటిషన్‌ను క్వాస్ చేయడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో కూనంనేని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ సైతం సుప్రీంకోర్టు తాజా తీర్పుతో కూనంనేని సాంబశివరావుకు గట్టి షాక్ తగిలినట్లు అయింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# తెలంగాణ ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలు వచ్చేశాయ్.



హైదరాబాద్, జనవరి 15: తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న వివిధ ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్ జరగనుంది. ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఈఏపీసెట్ (అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలు జరగనున్నాయి. మే 2 నుంచి 5 వరకు ఈఏపీసెట్ (ఇంజినీరింగ్) పరీక్షలను నిర్వహించనున్నారు.ఇక మే 12న తెలంగాణ ఈసెట్, జూన్ 1న ఎడ్‌సెట్, జూన్ 6న లాసెట్, పీజీఎల్ సెట్, జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్, జూన్ 16 నుంచి 19 వరకు పీజీఈసెట్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి బుధవారం (జనవరి 15) విడుదల చేసింది. ఈ పరీక్షలకు జేఎన్‌టీయూ(హెచ్), ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలు కన్వీనర్‌లుగా వ్యవహరించనున్నాయి. పలు ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ ప్రవేశ పరీక్షలను ఉన్నత విద్యా మండలి ప్రతీ యేటా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పూర్తి వివరాలను ఈ కింది షెడ్యూల్‌లో తెలుసుకోవచ్చు.



# ముంచుకొస్తున్న సముద్ర ముప్పు.. ముందస్తు హెచ్చరికలు జారీ

కేరళ, తమిళనాడు తీరాలకు 'కల్లక్కడల్ ముప్పు పొంచి ఉందని కేంద్రం ముందస్తు హెచ్చరిక జారీ చేసింది. రాత్రి అకస్మాత్తుగా సముద్రంలో వచ్చే ఉప్పెన కారణంగా బలమైన అలలు ఎగసిపడే అవకాశం ఉందని సమాచారం. 11.30 గంటల వరకు తీరంలోని వివిధ ప్రాంతాల్లో 0.5 మీ. నుంచి 1 మీటర్ల మేర అలల తాకిడి ఉంటుందని, సముద్ర ఉప్పెన ముప్పు పొంచి ఉందని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ హెచ్చరించింది.ఐఎన్‌సీవోఐఎస్' సమాచారం ఇచ్చిన నేపథ్యంలో కేరళ విపత్తు ప్రతిస్పందన నిర్వహణ సంస్థ 'కేఎస్‌డీఎంఏ' అప్రమత్తమైంది. అధికారుల సూచన మేరకు తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించింది. తీర ప్రాంత వాసులు ఎట్టి పరిస్థితుల్లో చిన్న పడవలు, దేశవాళీ పడవలు వేసుకొని సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించింది. ముందుగానే పడవలను సురక్షిత ప్రదేశానికి చేర్చుకోవాలని ప్రకటించింది. ప్రస్తుతం జారీ చేసిన ప్రకటనను విరమించుకునే వరకు పర్యటకులు బీచ్‌లలో విహారానికి రావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. తీర ప్రాంతాలపై అదనపు నిఘా ఉంచాలని అధికారులకు 'కేఎస్‌డీఎంఏ' సూచించింది.

కల్లక్కడల్ అనేది సముద్రంలో అకస్మాత్తుగా సంభవించే మార్పు. అంటే సముద్రం ఓ దొంగలా దూసుకొస్తుందని అర్థం. హిందూ మహాసముద్రంలోని దక్షిణ భాగంలో కొన్ని సార్లు వీచే బలమైన గాలులే సముద్రం ఇలా అకస్మాత్తుగా ఉప్పొంగడానికి కారణమని 'ఐఎన్‌సీవోఐఎస్' సంస్థ వెల్లడించింది. ఎలాంటి సూచన, హెచ్చరిక లేకుండానే ఆ గాలులు వీస్తుంటాయని పేర్కొంది. అందుకే దీనిని స్థానికంగా 'కల్లక్కడల్' అని పిలుస్తారు.

# మైనర్ తో వెట్టి చాకిరి చేయిస్తున్న ఓనర్లు అరెస్ట్ చేసిన పోలీసులు

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ లో భాగంగా వివిధ షాపులు పనిచేస్తున్న ముగ్గురు బాలలను రెస్క్యూ చేసి, పనికి పెట్టుకున్న షాపు యజమానులపై చైల్డ్ లేబర్ మరియు జోనల్ జస్టిస్ ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ముగ్గురు పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచగా వారిని షెల్టర్ హోమ్ లకు తరలించారు. సిఐ పరశురాం మాట్లాడుతూ మైనరు బాలలు ఎవరు కూడా పనిలో పెట్టుకోవద్దు. ఎవరైనా షాప్ యజమానులు మైనర్ బాలులను పనికి పెట్టుకున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.

# మహాకుంభ్‌లో ఐఐటీ బాబా..



ప్రయాగ్‌రాజ్, జనవరి 15: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంభమైన 'మహా కుంభమేళా'కు భక్తులు పోటెత్తారు. భక్తులంతా త్రివేణి సంగమానికి (గంగా, యమునా, సరస్వతీ నదులు కలిసే చోటు) తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అయితే ఈ మహాకుంభ్‌కు దేశ నలుమూలల నుంచి రకరకాల సాధువులు ప్రయాగ్‌రాజ్ చేరుకుంటున్నారు. ఇక సాధువుల్లో ఆధునిక జీవితానికి స్వస్తి పలికి ఆధ్యాత్మిక జీవితాన్ని ఆస్వాదిస్తున్న కొందరు టెకీ బాబాలు కూడా మహాకుంభ్‌లో దర్శనమిచ్చారు. ఐఐటీ బాంబేలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చదువుకుని బాబాగా మారిన ఓ సాధువు మహాకుంభ్‌కు వచ్చాడు. ప్రస్తుతం ఈ 'ఐఐటీయన్ బాబా' ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.మహాకుంభ్‌కు వచ్చిన రకరకాల బాబాలను మీడియా ఇంటర్వ్యూ చేస్తున్న క్రమంలో ఈ ఐఐటీ బాబా కథనం వెలుగులోకి వచ్చింది. అతడి మాటతీరుని చూసి ఆశ్చర్యపోయిన మీడియా ప్రతినిధులు అతడిని ప్రశ్నించగా అసలు విషయం చెప్పుకొచ్చాడు. తన పేరు అభయ్ సింగ్ అని, తాను %××ు% బాంబేలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివినట్లు తెలిపాడు. దీంతో అందరూ ఆయన్ను ఐఐటీ బాబాగా పిలవడం ప్రారంభించారు. కుంభమేళాకు వస్తున్న భక్తులు ఐఐటీ బాబాతో ఫొటోలు దిగుతుండటంతో స్పెషల్ అట్రాక్షన్‌గా మారాడు.ఐఐటీ బాబా అభయ్ సింగ్‌ది హర్యానా రాష్ట్రం. శాస్త్ర, సాంకేతిక జీవితాన్ని వదిలేసి ఆయన.. ఆధ్మాత్మిక లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. ఈ దశకు ఎందుకు చేరారని ప్రశ్నించగా.. ఇదే అత్యుత్తమ దశ అని సమాధానం చెప్పాడు. ఇంజినీర్ బాబా ఫోటోగ్రాఫీ, ఆర్ట్స్ పట్ల ఫోకస్ పెట్టడానికి ముందు బాంబేలో నాలుగేళ్ల పాటు చదువుకున్నాడు. అక్కడి క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఓ జాబ్ కూడా సంపాదించాడు. ఆ తర్వాత కార్పొరేట్ కంపెనీలో కొన్నేళ్లు పనిచేసి, జాబ్ వదిలేసి సన్యాసుల్లో కలిసిపోయాడు. నిజానికి, ఐఐటీలో చదివే సమయంలోనే ఫిలాసఫీ వైపు మొగ్గు చూపాడట. పలు ఫిలాసఫీ కోర్సులు కూడా చదవడంతోపాటు పోస్ట్ మాడర్నిజం, సోక్రటీస్, ప్లేటోలనూ చదివేశాడు. శివుడిని ఆరాధించే ఐఐటీ బాబా.. ఇప్పుడు ఆధ్యాత్మికతను ఎంజాయ్ చేస్తున్నట్లు ఇంగ్లీష్ భాషలో అనర్గలంగా చెబుతున్నాడు. సైన్స్ ద్వారా ఆధ్యాత్మికతను అర్థం చేసుకుంటున్నట్లు తెలిపాడు. కాగా జనవరి 13న ప్రారంభమైన మహాకుంబ్ ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది.

# కుంభమేళాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా సాధ్వి హర్ష్ రిచారియా..



కుంభమేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండిపోయింది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్యస్నానాలే. ప్రయాగ్‌రాజ్‌కు తొలిరోజు కోటి 75 లక్షల మంది వస్తే.. సంక్రాంతి రోజున రెండు కోట్ల మంది వచ్చారు. ఇదే రద్దీ మూడో రోజు బుధవారం కూడా కొనసాగుతోంది.. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కావడంతో ఇప్పుడు మిస్ అయితే.. మళ్లీ ఇలాంటి మహా కుంభమేళాలో పాల్గొనడం దాదాపుగా అసాధ్యం. అందుకే.. పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు.అయితే.. ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో ఓ మహిళా సాధ్వి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. సాధ్వి దుస్తులతో కుంభమేళా వేదిక దగ్గర హల్‌చల్ చేస్తున్నారు హర్ష్ రిచారియా.. అంతేకాదు స్వామీజీలతో కలిసి రథంపై ఆమె ఊరేగారు.. అంతేకాకుండా కేవలం సాధువులకు మాత్రమే ప్రవేశం కల్పించే షాహీ స్నాన్‌లో హర్ష్ రిచారియాకు కూడా స్థానం కల్పించారు.. దీంతో కుంభమేళాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలుస్తున్న హర్ష రిచారియా గురించి గూగుల్ కూడా వెతుకుతున్నారు నెటిజన్లు.. కుంభమేళాలో ఆమెకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సైతం వైరల్ అవుతున్నాయి..అయితే సాధ్వి హర్ష్ రిచారియా తీరుపై భగ్గుమన్నారు జ్యోతిష్య పీఠం శంకారాచార్య అవిముక్తేశ్వరానంద్ సరస్వతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. పవిత్ర కుంభమేళాలో అందానికి ప్రాధాన్యత లేదని , అధ్యాత్మికతకు మాత్రమే చోటు ఉంటుందని స్పష్టం చేశారు. సాధువులతో కలిసి రథంపై ఊరేగడం.. షాహీస్నాన్‌లో పాల్గొనడం హిందూ ధర్మానికి విరుద్ధమన్నారు. కుంభమేళాలో ఇలాంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడం తగదన్నారు శంకరాచార్య కొన్ని సార్లు తాను రెండేళ్ల క్రితం సన్యాసం స్వీకరించినట్టు చెప్పారు హర్ష్ రిచారియా.. అయితే కుంభమేళాలో ఆమెపై వివాదం చెలరేగడంతో టీవీ9తో ప్రత్యేకంగా మాట్లాడారు.. కాషాయం దుస్తులు వేసుకున్నంత మాత్రాన సన్యాసిని కావాల్సిన అవసరం లేదన్నారు. తాను శాంతిని ఇష్టపడతానని, మంత్రాలు పఠించడం ద్వారా తనకు సాంత్వన లభిస్తుందని అన్నారు.

# అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సి కాదు..



ప్రముఖ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఇటీవల జో రోగన్ పోడ్‌కాస్ట్‌లో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పారు. భారత్ పట్ల అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సి కాదన్నారు. కరోనా మహమ్మారి తర్వాత జరిగిన ఎన్నికల్లో భారత్‌తో పాటు ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రభుత్వాలు పడిపోయాయని అన్నారు. మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఈ ప్రకటనపై భారత ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది.ఈ ప్రకటనపై పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ చైర్మన్, బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ జుకర్‌బర్గ్ వాదనలను ఖండించారు. 2024 ఎన్నికలలో %చీణూ% (నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్) ప్రభుత్వం అధికారాన్ని నిలుపుకున్నట్లు పేర్కొన్నారు. "ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, భారతదేశం 2024 ఎన్నికలను 640 మిలియన్లకు పైగా ఓటర్లతో నిర్వహించింది. జుకర్‌బర్గ్ చేసిన వాదన వాస్తవంగా సరికాదు. జుకర్‌బర్గ్ నుండి తప్పుడు సమాచారాన్ని చూడటం నిరాశపరిచింది. వాస్తవాలు, విశ్వసనీయతను సమర్థించాలని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.జనవరి 10న, కోవిడ్ -19 మహమ్మారి తర్వాత అధికార మార్పుపై పాడ్‌కాస్ట్ వేదికగా మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ప్రకటన భారతదేశంలో వివాదానికి కారణమైంది. మహమ్మారి తర్వాత, భారతదేశంతో సహా చాలా దేశాల్లో అధికార మార్పు జరిగిందని, దీని కారణంగా ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం తగ్గిందని జుకర్‌బర్గ్ అన్నారు. ఇప్పుడు ఈ ప్రకటనపై మొత్తం వివాదం తలెత్తింది. జుకర్‌బర్గ్ ప్రకటన భారతదేశానికి వ్యతిరేకమని దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మెటా సీఈవో భారత దేశానికి క్షమాపణలు చెప్పారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





# చిరంజీవి లైనప్ చూసారా..

భోళా శంకర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి పూర్తిగా మారిపోతున్నాడు. తనను తాను కొత్తగా చూపించుకోవాలని చూస్తున్నాడు. ఇకపై వయసుకు తగ్గ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించాలని డిసైడ్ అయినట్టు హింట్ ఇస్తున్నాడు. అయినా మన పిచ్చిగానీ.. చిరు డాన్సులని ఇప్పుడు కొత్తగా చూడాలా..? మెగాస్టార్‌లోని మాస్ యాంగిల్ మనకు తెలియనిదా..? అందుకే ఆయనేం చేసినా.. రొటీన్‌గానే అనిపిస్తుంది ఆడియన్స్‌కు. అందుకే ఇప్పుడు మెగాస్టార్ ఇంకాస్త మారిపోతున్నాడు. తోటి హీరోల దారిలోనే ఈయన కూడా వెళ్తానంటున్నారు. మాస్ సినిమాలతో పూనకాలు పుట్టించడం చిరంజీవికి కొత్తేం కాదు.ఆయనలోని మాస్‌ను మరీ ఎక్కువ చూసినందుకేమో గానీ.. ఈ మధ్య చిరంజీవి ఎంచుకుంటున్న కథలు రొటీన్ అవుతున్నాయనే విమర్శలొస్తున్నాయి. మరోవైపు రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి హీరోలు జైలర్, విక్రమ్ అంటూ వయసుకు తగ్గ పాత్రలు చేస్తుంటే.. చిరు ఎందుకు చేయట్లేదనే ప్రశ్నలు కూడా రైజ్ అవుతున్నాయి. రజినీ, కమల్ వరకు ఎందుకు.. అఖండ తర్వాత బాలయ్య థింకింగ్ కూడా మారిపోయింది. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్‌లోనూ ఏజ్డ్ రోల్ చేసాడు బాలయ్య. అఖండ 2 లైన్‌లో ఉంది.



ఇప్పుడు చిరంజీవి కూడా తోటి హీరోల్లా ఆలోచిస్తున్నారేమో అనిపిస్తుంది. ప్రస్తుతం నటిస్తున్న విశ్వంభర విజువల్ ఎఫెక్ట్స్ బేస్డ్ సినిమా. అలాగే లైన్‌లో ఉన్న శ్రీకాంత్ ఓదెల సినిమాలో ఎక్కువగా మాస్ సంభవం ఉండబోతుంది. ఈ సినిమాలో హీరోయిన్, పాటలు లాంటి రెగ్యులర్ కమర్షియల్ అంశాల కంటే ఎక్కువగా కథపై ఫోకస్ చేస్తున్నాడు ఓదెల.కొత్తగా ప్రయత్నిస్తూనే.. తన స్ట్రెంత్ సినిమాలు కూడా వదలట్లేదు చిరంజీవి. అనిల్ రావిపూడితో త్వరలోనే అల్టిమేట్ ఎంటర్‌టైనర్ ప్లాన్ చేస్తున్నాడు. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదల ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి చిరు లైనప్ మామూలుగా లేదిప్పుడు.

## పాకిస్తాన్ గడ్డపై కాలు మోపనున్న హిట్ మ్యాన్! ఇంతకీ కారణం ఏంటో తెలుసా?




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 క్రికెట్ ప్రపంచానికి మరో అరుదైన క్షణాన్ని అందిస్తోంది. ఈ మెగా ఈవెంట్ ఫిబ్రవరి 19న పాకిస్తాన్‌లో ప్రారంభం కానుంది. 1996 క్రికెట్ వరల్డ్ కప్ తర్వాత పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న తొలి ప్రధాన ఐసీసీ టోర్నమెంట్ ఇదే కావడం విశేషం. అయితే, ఈ ఈవెంట్‌కి ముందే ఆసక్తికర మలుపులు చోటు చేసుకుంటున్నాయి.భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవానికి హాజరవుతూ, పాకిస్తాన్ పర్యటన చేస్తారని సమాచారం. ఇది పాకిస్తాన్‌లో క్రికెట్ పునరుద్ధరణలో కీలక ఘట్టంగా భావించబడుతోంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, ప్రారంభ వేడుకలో అన్ని జట్ల కెప్టెన్లు పాల్గొనాలి, అందులో రోహిత్ కూడా ఉండడం ఖాయమని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. ముఖ్యంగా ఫిబ్రవరి 23న జరగనున్న భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఇక భారత జట్టు ఫైనల్‌కు చేరితే, అది కూడా దుబాయ్‌లోనే నిర్వహిస్తారు. పాకిస్తాన్‌ను ఆతిథ్య దేశంగా మిగిలిన జట్లు కూడా తమదైన స్టైల్‌లో మెరిసేందుకు సిద్ధమవుతున్నాయి.భారతదేశం, పాకిస్తాన్ మధ్య రాజకీయ సంబంధాలు ఎంత విభిన్నంగా ఉన్నా, క్రికెట్ మాత్రం ఈ రెండు జట్లను ఒకే వేదికపైకి తీసుకురావడంలో విజయవంతమవుతోంది. ఈ టోర్నమెంట్ ద్వారానే ప్రపంచం క్రికెట్‌కు మరింత దగ్గరవుతుంది.

# పాలకూరతో పాటు ఇవి తినడం మంచిదేనా ?

మన రోజు తినే భోజనంలో పాలకూర, కరివేపాకు, కొత్తిమీర, మెంతికూర వంటి ఆకుకూరలు ఉంటాయి. వీటిలోని పోషకాల వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అన్ని ఆకుకూరలు కంటే కూడా ముఖ్యంగా పాలకూర తినడాన్ని చాలా మంది ఇష్టపడుతారు. ఎందుకంటే ఇది రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. కానీ పాలకూరతో పాటు కొన్ని తినడం మంచిది కాదంటున్నారు. ఈ ఆకు కూర వండటంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఆరోగ్యానికి పాలకూర అవసరం

పాలకూరలో ఐరన్, ప్రోటీన్, విటమిన్ ఏ, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని బలంగా ఉంచడంలో సహాయపడుతాయి. కానీ కొన్ని ఆహార పదార్థాలతో కలిపి పాలకూర తినడం వల్ల అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

పాలకూరతో తినకూడని కాంబినేషన్లు

ఒక మంచి ఆహారంగా భావించే పాలకూరను కొన్ని ఆహారాలతో కలిపి తినడం వల్ల శరీరానికి హాని కలిగే



అవకాశం ఉంది. ఇలాంటి కొన్ని ఆహార కాంబినేషన్లు ఇప్పుడు చూద్దాం

నువ్వులు ఎండు నువ్వులతో పాలకూర తినడం వలన జీర్ణకోశ సమస్యలు తలెత్తుతాయి. కడుపులో మంట, మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. ఈ రెండు పదార్థాలు కలిసి శరీరానికి అనుకూలంగా ఉండవు.

చీజ్ చీజ్ పాల నుంచి తయారవుతుంది. ఇది ప్రోటీన్, కొవ్వు, క్యాల్షియంతో నిండిన పదార్థం. అయితే దీనికి సహజంగా జీర్ణక్రియకు అవసరమైన ఫైబర్ లేదా ఇతర పదార్థాలు ఉండవు. పాలకూరలో ఐరన్, కాల్షియం, విటమిన్లతో పాటు పలు పోషకాలు ఉంటాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, పాలకూరలో ఉండే కొన్ని ఆక్సాలేట్స్ అనే పదార్థాలు చీజ్‌లో ఉండే కాల్షియంతో రసాయనిక సంబంధాన్ని కలిగి కొందరికి జీర్ణ సమస్యలు కలిగిస్తాయి. దీని వల్ల మీ శరీరం అవసరమైన పోషకాలను తీసుకోలేకపోతుంది.

పులుపు పండ్లు

పులుపు పండ్లలో ఉన్న సిట్రిక్ ఆసిడ్ పాలకూరలోని ఐరన్‌తో కలిస్తే.. అది శరీరంలో సరిగ్గా ఉపయోగపడకపోవడంతో శరీరంలో ఆమ్ల స్థాయిలు పెరుగుతాయి. ఈ పరిస్థితి మూత్రపిండాలకు ఒత్తిడి పెడుతుంది. అలాగే (%ఖతీఱఱఖుతీఎ హ్శీఅవం%) వంటి సమస్యలకు దారితీస్తుంది. దీంతో పులుపు పండ్లు, పాలకూరను కలిసి తీసుకోవడం కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అందువల్ల ఈ పండ్లను వేరు వేరు ఆహారంగా తీసుకోవడం మంచిది.

చేపలు చేపలు, పాలకూర కలిపి తినడం వల్ల ఆహార పదార్థాల సమతుల్యతలో అసమతుల్యత ఏర్పడుతుంది, ఎందుకంటే చేపలలో ఉండే ప్రోటీన్లు, పాలకూరలో ఉండే ఐరన్, ఆక్సలేట్స్ ఒకదానితో ఒకటి అనుకూలంగా పనికిరావు. ఇది శరీరంలో కొత్త సమస్యలను కలిగించవచ్చు. టీ టీలో ఉన్న టానిన్స్, పాలిఫెనాల్స్ పాలకూరలోని ఐరన్‌ను శరీరంలో శోషించడంలో అడ్డంకిగా మారుతాయి. ఈ కారణంగా పాలకూర తిన్న తర్వాత టీ తాగడం శరీరానికి ఐరన్ శోషణలో అంతరాయం కలిగిస్తుంది. అందువల్ల, పాలకూర తిన్న తర్వాత టీ తాగకపోవడం మంచిది.

పాలకూర తినడంలో జాగ్రత్తలు పాలకూర పోషకాల పరంగా అద్భుతమైనది అయినప్పటికీ.. ఈ పైన చెప్పిన ఆహార పదార్థాలతో కలిపి తినకూడదు. ఈ కాంబినేషన్ల వల్ల శరీరానికి అవసరమైన పోషకాల లభ్యత తగ్గిపోతుంది. అందువల్ల, పాలకూరను తినేటప్పుడు ఇది సరైన పదార్థాలతోనే కలపాలని గుర్తుంచుకోండి.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu, “Mail I’d: telanganamuchatlu@gmail.com.